# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-2 14, అక్టోబరు, 2014

హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి సమీపంలో ఓ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి డా.టి.రాజయ్యను కోరారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగితే మంచి వైద్యం అందుబాటులో లేదని, క్షతగాత్రులను హైదరాబాద్ దాకా తీసుకురావడం రిస్కుతో కూడుకున్నదన్నారు. అటు జాతీయ రహదారికి అందుబాటులో, ఇటు నల్గొండ జిల్లా ప్రజలకు ఉపయోగపడే విధంగా మెడికల్ కాలేజీతో కూడిన వైద్యశాల నిర్మించాలని చెప్పారు.

---

సిపిఆర్ఓ టు సిఎం